సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

| సంపుటి : 02 | సంచిక : 61 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శుక్రవారం | 20.06.2025 |
|---|---|---|---|---|



ఇందిరా మహిళా శక్తితో మహిళలకు

## ఆర్థిక భరోసా

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- వనిత టీ స్టాల్‌ను ప్రారంభించిన కలెక్టర్

**జనగామ, మన చౌరాస్తా :** రాష్ట్రంలోని కోటి మంది మహిళా మణులను కోటీశ్వరులగా తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో ఇందిరా మహిళాశక్తి పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, అందుకనుగుణంగా మహిళా సంఘా సభ్యులతో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వివిధ యూనిట్లను ప్రారంభిస్తున్నట్టు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. బచ్చన్నపేట మండలంలోని ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా పోచన్నపేట గ్రామానికి చెందిన రేణుక అనే ఎస్‌హెచ్‌సీ సభ్యురాలు రచన మహిళా సమైక్య ద్వారా రెండు లక్షల రుణం పొంది వనిత టీ స్టాల్ ని ఏర్పాటు చేసుకున్నారు. దీనిని గురువారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని జిల్లాలోని ఆయా గ్రామాల్లో అర్హులైన మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా బ్యాంక్‌ల నుంచి రుణాలు అందేలా చేసి ఒక ప్రణాళికతో, మార్కెట్ డిమాండ్‌ను అనుసరించి సభ్యులు ఈ పథకాన్ని వినియోగించుకునేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతీ మహిళ ఆర్థికంగా బలపడాలని, కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ స్వయం సమృద్ధి సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వనిత టీ స్టాల్‌లో అందరికీ కలెక్టర్ టీ ఆర్డర్ చేసి ఆ బిల్లు మొత్తాన్ని యజమాని రేణుకకు అందించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ వసంత, మండల స్పెషల్ అధికారి రామారావు నాయక్, ఎంపీడీఓ మల్లికార్జున్, డీటీ ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.






2 లో





### ఇందిరమ్మ ఇండ్లకు నంబర్లు వేసి

# మౌలిక సదుపాయాలు కల్పించాలి

**జనగామ, మన చౌరాస్తా :** మూడో విడత ఇందిరమ్మ ఇండ్లు కట్టుకున్న వారికి ఇంటి నెంబర్లు వేసి, మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బొట్ల శేఖర్ కోరారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కొన సాగుతున్న మూడో విడత ఇందిరమ్మ ఇండ్ల రిలే నిరాహార దీక్షలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. జనగామ పట్టణంలో మూడో విడత ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న వారికి ఇంటి నెంబర్లు వేయాలని కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం 2012లో పేదలకు ఇంటి స్థలాల పట్టాలు ఇచ్చిందని, అందులో పేదలు అప్పులు చేసి ఇండ్లు కట్టుకున్నారని అన్నారు. వారికి ఇంటి నెంబర్లు వేయకుండా అధికారులు చాలా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పేదలకు సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు రజక సంఘం ఏదునూరి మదన్, సీపీఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకట మల్లన్న, బోట్ల శ్రావణ్, పాము శ్రీకాంత్, పార్టీ సభ్యులు కచ్చగల్ల వెంకటేష్, షాగ ప్రమీల, వరలక్ష్మి, వడ్లకొండ వెంకటేష్, మూడో విడత లబ్ధిదారులు అరుణ, తులసి, గడ్డం నాగమణి, పాల్వాయి పద్మ, కొలిపాక రేణుక, గిరి మల్ల రాజమణి, లలిత, పుట్ట పద్మ, లక్ష్మి, చంద్రగిరి శోభ, సల్ల శైలజ, గణిపాక ఎల్లమ్మ, రజిత,అండమ్మ తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ, మన చౌరాస్తా :** ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు రెవెన్యూ సదస్సుల ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం బచ్చన్నపేట మండలం లక్ష్మ పుర్ గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు రాయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సాంకేతిక అంశాలను జాగ్రత్తగా గమనించాలని, సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డుల్లో పొందుపర్చాలని అన్నారు. ఎలాంటి వివాదాలు లేని తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ఈ రెవెన్యూ సదస్సులు ముగిసిన తరువాత క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా చూడాలన్నారు. సదస్సులో భాగంగా అదే గ్రామానికి చెందిన నూకల సాత్విక అనే మహిళా రైతు పాస్ బుక్‌లో తప్పుగా తన పేరు స్వాతిక అని పడడంతో.. ఈనాటి రెవెన్యూ సదస్సులో తన పేరు సవరణ కోసం దరఖాస్తు చేసుకుంది. వెంటనే తహసీల్దార్ స్పందించి భూ భారతి పోర్టల్‌లో ఆమె పేరును సవరించారు. కార్యక్రమంలో తహసీల్దార్, డీటీ పాల్గొన్నారు.



# పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని నిరసన

**బచన్న పేట, మన చౌరాస్తా :** రాష్ట్రంలోని విద్యార్థులకు పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బస్ స్టాండ్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మురళి కృష్ణ మాట్లాడుతూ ఆర్టీసీ విద్యార్థుల బస్ పాస్ చార్జీలు పెంచడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో ఉండే పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు చదువు నిమిత్తం ఆర్టీసీ బస్సుల ద్వారా పట్టణాలకు వెళ్లి చదువును కొనసాగిస్తున్న పరిస్థితి నెలకొందని, పేద విద్యార్థులు విద్యకు దూరం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన అన్నారు. ఒక్కో విద్యార్థిపై రూ.250 నుంచి రూ. 350 వరకు పెంచడంతో ఇబ్బందులు పడతున్నారన్నారు. పెంచిన చార్జిలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు అఖిల్, సతీష్, సంజయ్, రాకేష్, రవి తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**జనగామ, మన చౌరాస్తా :** అడవికేశ్వాపూర్ గ్రామ పరిధిలో గతంలో పారిశుద్ధ్య కార్మికుడిగా పని చేసిన ముప్పిడి చంద్రయ్య భార్య గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సీపీఎం జిల్లా నాయకుడు ధర్మ భిక్షం ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు కష్టసుఖాలను పంచుకునే ముందుటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ నాయకులు కొడిమల ప్రభాకర్, ఉత్కూరి సారయ్య, గుడురు కర్ణాకర్, బానోతు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా దినోత్సవానికి అంతా రెడీ

**జనగామ, మన చౌరాస్తా :** ఈ నెల 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో ఉదయం 7 గంటలకు అంతర్జాతీయ యోగా ఉత్సవాల వేడుకలను నిర్వహించనున్నట్లు గురువారం కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పక పాల్గొనాలని కలెక్టర్ అన్నారు. ప్రస్తుత జీవనశైలిలో ప్రజలు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడిని అధిగమించడానికి, ఆరోగ్యం మెరుగు పరచుకోవడానికి, అలాగే చురుగ్గా ఉండడానికి యోగ మంచి సాధనమని అన్నారు.

### భూ భారతి దరఖాస్తులను

# వేగవంతంగా పరిష్కరించాలి

**జనగామ, మన చౌరాస్తా :** భూ భారతిలో వస్తున్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో భూభారతి జాతీయ కుటుంబ లబ్ది పథకం (ఎన్ఎఫ్‌బీఎస్) సన్న బియ్యం బీఎల్‌వో లకు శిక్షణ తదితర అంశాలపై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి కింద స్వీకరించిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా వెళ్లాలన్నారు. ప్రతి ఒక్క దరఖాస్తును క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని పొరపాట్లు చేయకూడదన్నారు. వాస్తవాలను పరిగణలోనికి తీసుకోవాలని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిశీలించాలన్నారు. సర్వేనెంబర్ మిస్ మ్యాచ్ అయితే నోటీసు ఇవ్వాలని సూచించారు. ప్రతి దరఖాస్తుకు క్షేత్రస్థాయి పర్యవేక్షణ అవసరమని, అలాగే రికార్డ్ లో ఆధారాలు లేనట్లయితే నోటీసు ఇచ్చి సంజాయిషీ ఇస్తూ పరిష్కరించాలన్నారు. సాదాబై నామా, అసైన్డ్ లండ్ లను దశల వారీగా పరిష్కరించాలన్నారు. జిల్లాలో జాతీయ కుటుంబ లబ్ధి పథకానికి దరఖాస్తు చేసుకున్న వాటిని మండలాల వారీగా విభజించి పర్యవేక్షణ చేసి నివేదిక అందించాలన్నారు. సన్న బియ్యం పంపిణీ వేగవంతంగా చేపట్టేందుకు డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు. బీఎల్‌వో లకు శిక్షణ ఇచ్చేందుకుగాను మండల స్థాయిలో అనువైన ప్రదేశాలను గుర్తించాలని కలెక్టర్ సూచించారు అలాగే పెండింగ్లో ఉన్న ఫామ్ 6,7,8 దరఖాస్తుల పరిశీలనను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు గోపి రామ్, డీఎస్ వెంకన్న, డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమంతు నాయక్, జిల్లా సివిల్ సప్లై డీఎం హతిరామ్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.











# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినం

**జనగామ, మన చౌరాస్తా :**
కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను గురువారం ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసి, దేశంలో అనేక సంస్కరణలు చేసి.. నేడు దేశాన్ని ఒక గొప్ప స్థాయిలో ఉందంటే ఆది కేవలం రాహుల్ గాంధీ కుటుంబం అని చెప్పక తప్పదని పలువురు నేతలు కొనియాడారు. కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాల్ రాజు గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బడికే ఇందిరా కృష్ణస్వామి, మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, మాజీ కౌన్సిలర్లు మేడ శ్రీనివాస్, గాదెపాక రాంచందర్, ఏఎంసీ డైరెక్టర్లు నామాల శ్రీనివాస్, బన్సీ నాయక్, బొట్ల నర్సింగరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల సమ్మయ్య, బక్క శ్రీనివాస్, అజారుద్దీన్, పాముకుంట్ల మధు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు వంగాల కళ్యాణి, మున్నీ బేగం, జనగామ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాష్ యాదవ్, అండాలు, భాగ్య, మున్సిపల్ వివిధ వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ పార్క్ వద్ద...

పట్టణంలోని నెహ్రూ పార్క్ వద్ద నిర్వహించిన వేడుకల్లో ఆర్టీఏ మెంబర్ చిలువేరు అభి గౌడ్ పాల్గొన్నారు. ఈ



సందర్భంగా కేక్ కట్ చేసి, ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బచ్చనపేటలో...

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని బచ్చన్నపేట మండల కేంద్రంలోని ప్రధాన చౌరాస్తాలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మా చారి, నాయకులు జంగిటి విద్యానాథ్, పడమటి కేశ్వపూర్ మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్, నల్లగోని బాల కిషన్, అల్వాల ఎల్లయ్య, వంచ వెంకట్ రెడ్డి, మసూద్, తదితరులు పాల్గొన్నారు.





# పల్లాకు ఆర్ఎస్‌పీ పరామర్శ

జనగామ, మన చౌరాస్తా : శస్త్రచికిత్స అనంతరం యశోద ఆసుపత్రిలో కోలుకుంటున్న జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిని మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురువారం పరామర్శించారు. పల్లా ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని తర్వగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య



**చేర్యాల, మన చౌరాస్తా :** మనస్తాపంతో ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో గురువారం జరిగింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎం.డి జాఫర్ (44) అతని భార్య ఇద్దరు రోజువారి కూలి( మేస్త్రి) పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. కొన్ని రోజులుగా పనికి వెళ్లకుండా ఖాళీగా ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. మద్యానికి బానిసై భార్యతో గొడవపడి మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతునికి ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



# బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమరవెల్లి మండలంలో ఐనాపూర్ గ్రామానికి చెందిన సబ్బని యాదవ్వ గురువారం అనారోగ్యంతో మరణించారు. విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో కుడిక్యాల శ్రీనివాస్, భూమలింగం, పచ్చిమడ్ల స్వామి గౌడ్, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, బాల మోహన్ తదితరులు పాల్గొన్నారు.




# పెద్ది నుంచి మరో లుక్..

రామ్ చరణ్ హీరోగా, జాన్వీ కపూర్ హీరోయిన్‌గా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం 'పెద్ది'. ఇప్పటికే భారీ హైప్‌ను సెట్ చేసుకున్న ఈ ప్రాజెక్ట్ లో చాలామంది క్రేజీ స్టార్‌లు భాగమవుతున్నారు. వారిలో ఓటిటిలో సంచలనంగా నిలిచిన 'మిర్జాపూర్' సిరీస్ ఫేమ్.. మున్నా భయ్యా అంటేనే గుర్తుకు వచ్చే దివ్యేంద్ర శర్మ కూడా ఉన్నారు.ఈ సినిమాలో దివ్యేంద్ర శర్మ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇటీవల విడుదలైన అతడి ఫస్ట్ లుక్ పోస్టర్ మంచి స్పందన రాబట్టింది. తాజాగా మేకర్స్ మున్నా భయ్యా పుట్టినరోజు సందర్భంగా మరో స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో దివ్యేంద్ర క్రికెట్ బాల్ పట్టుకుని మాస్ లుక్‌లో పవర్‌ఫుల్ అవతారంలో కనిపిస్తున్నాడు. కాగా అతను ఈ సినిమాలో 'రామ్ బుజ్జి' అనే పాత్రలో కనిపించనున్నారని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికి ఈ పోస్టర్ సోషల్ మీడియాలో ట్రెండిరగ్ అవుతుండగా ఫ్యాన్స్‌లో హైప్ పెంచేస్తోంది. ఈ భారీ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. వృద్ధి సినిమాస్ నిర్మాణం వహిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న గ్రాండ్‌గా విడుదల కానుంది.



## నేరుగా ఓటిటిలోకి ఉప్పుకప్పురంబు

ఇండస్ట్రీలో కొన్ని కలయికలను అసలు ఎవరూ ఊహించలేం. అలాంటి కలయికల్లో ఒకటి సుహాస్, కీర్తి సురేష్ . వీరిద్దరి కాంబోలో 'ఉప్పు కప్పురంబు' అనే సినిమా తెరకెక్కిన్న సంగతి తెలిసిందే. అని. ఐ. వి శశి దర్శకత్వంలో ఈ సినిమాకు వసంత్ మరళీ కృష్ణ కథ అందించగా, ఎల్లనార్ ఫిల్మ్స్ ప్రై. లి బ్యానర్ పై రాధికా లావు నిర్మిస్తున్నారు. 90ల బ్యాక్ డ్రాప్ లో రూపొందిన ఈ సినిమాలో సెటైర్, కామెడీతో పాటూ ఓ సామాజిక సమస్య గురించి కూడా ప్రస్తావించినట్టు మేకర్స్ తెలిపారు. ఈ సినిమా ఆహ్లాదకరంగా, సెటైరికల్ గా ఉంటూనే ఆడియన్స్ ను ఎంతో ఆలోచింపచేసేదిగా ఉండనుందట. కాగా ఈ చిత్రం థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీలో రిలీజ్ కానుంది. ఇప్పటికే ఓటీటీ రిలీజ్ డేట్‌ను కూడా అనౌన్స్ చేశారు మేకర్స్ .. 'ఉప్పు కప్పురంబు' సినిమా జులై 4 నుంచి ప్రపంచ వ్యాప్తంగా 240కు పైగా దేశాల్లో ప్రైమ్ వీడియోలో స్పెషల్ గా ప్రీమియర్ కానున్నట్టు తెలిపారు. తెలుగులో రిలీజ్ కానున్న ఈ సినిమా తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో డబ్బింగ్ తో అందుబాటులోకి రానుంది. అయితే ఇప్పటికే టీజర్ ఆకట్టుకోగా.. తాజాగా ఈ మూవీ ట్రైలర్ కూడా రిలీజ్ చేశారు. కాగా ట్రైలర్ గనుక పరిశీలిస్తే.. ఊరి స్మశానంలో ఇంకా కేవలం నలుగురికి మాత్రమో చోటు ఉంటుంది. ఊరి పెద్దగా అధికారంలోకి వచ్చిన కీర్తి సురేష్ దాని ఎలా సాల్వ్ చేసింది? అనేది స్టోరి. కాగా విలేజ్ డ్రాప్ లో పూర్తి ఎంటర్ ట్రైనింగ్ మూవీ గా వస్తున్న ఈ మూవీలో కీర్తి లుక్ మొత్తం మార్చేసింది. చాలా రోజులకు బాబుమోహాన్ మంచి కం బ్యాక్ ఇచ్చినట్లు తెలుస్తోంది. సుహాస్ కూడా మంచి కామెడీ టైమింగ్ తో ఆకట్టుకున్నారు. టోటల్ గా ట్రైలర్ మాత్రం కాస్త కన్ఫ్యూజన్ గాను ఇటు ఎంటటైనింగ్‌గాను ఆకట్టుకుంది.






## 21న కన్నప్ప ప్రీ రిలీజ్ ఈవెంట్

మంచు విష్ణు హీరోగా, ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పౌరాణిక చిత్రం 'కన్నప్ప'. జూన్ 27న విడుదల కాబోతున్న ఈ భారీ చిత్రంలో పలువురు స్టార్ అందరు భాగం అవుతున్నారు. కానీ ప్రేక్షకులను థియేటర్లకు రపించేది మాత్రం ప్రభాస్ ఒక్కరే అన్నది ఇండస్ట్రీలో స్పష్టంగా వినిపిస్తున్న మాట. ఈ విషయాన్ని విష్ణు కూడా బాగా తెలుసుకున్నారు. అందుకే సినిమా ట్రైలర్‌లో ప్రభాస్‌కి ఎక్కువ స్క్రీన్ స్పేస్ ఇచ్చేలా ప్లాన్ చేశారు. ఈ చిత్రంలో ప్రభాస్ పాత్ర సుమారు అరగంట పాటు ఉండనుందని, ఇది తన కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచే సినిమా అవుతుందని ప్రభాస్ కూడా ఇప్పటికే పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు. అయితే తాజాగా ఈ మూవీ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు సంబందించిన వార్త వైరల్ అవుతుంది. జూన్ 21న హైదరాబాద్‌లో సాయంత్రం 6 గంటలకు ఈ ప్రీ-రిలీజ్ వేడుక ఘనంగా జరగనుంది. ఇందులో నటించిన స్టార్ అందరితో పాటు మిగతా టీమ్ మొత్తం హాజరు కానుంది. కానీ ప్రభాస్ హాజరవుతాడా? అన్నది పెద్ద ప్రశ్నగా మారింది. ఇక ప్రభాస్ కూడా హాజరైతే ఈ ఈవెంట్‌కి మరింత జోష్ వస్తుందని అందరూ ఆశిస్తున్నారు. ఇప్పటికే మోహన్ బాబు వ్యక్తిగతంగా ఫోన్ చేసి ప్రభాస్‌ను ఆహ్వానించాడట. మరి చూదాం డార్లింగ్ వస్తారో రారో..